
అంపేరాయని
సాహితీ
చక్రవర్తులు

మళ్ళా 'మోతీ' తిరిగివచ్చింది!' అన్నాడు శేఖరం ఆరోజు సాయంకాలం గ్రంథాలయంలో కలుసుకున్న మిత్రుడు సుధాకర్‌తో

'హమ్మయ్య! వచ్చిందికదా' అన్నాడు సుధాకర్, శేఖరం పక్కనే ఖాళీగాఉన్న కుర్చీలో కూర్చుని ఎదురుగాఉన్న కుర్చీలో కూచుని ఏదో పుస్తకం చూస్తూన్న మరో మిత్రుడు మాధవ్, కొంచంగా వంగి, సుధాకర్ గడ్డంపట్టుకుని, ముఖంపైకెత్తి అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ— 'ఒరేయ్! నాన్నా! ఏది తిరిగివచ్చిందని మవ్వనుకోవడం ?' అనడిగాడు

'అదే మొన్న ఇంట్లోంచి పారిపోయింది, వాళ్ళ పెంపుడు కుక్క 'మోతీ', దాని సంగతేగా' అన్నాడు సుధాకర్ అసలు విషయం బోధపడక

'అబ్బే! అదికాదు అది ఎటుపోయిందో పేరు వాళ్ళకెరుక కానీ, దానిమీద వీడు రాయలేదూ— 'మోతీ'—అని కథ, దాని సంగతి వీడంటూంట తిరిగి వచ్చిందట' అని అసలు విషయం విశదం చేశాడు మాధవ్

'మనం రాసిన కథలు తిరిగి రావడం అనేది కొత్త విషయం కాదుగా తను ప్రత్యేకంగా చెబుతూం టేనూ నిజంగా వాళ్ళ కుక్క తిరిగి వచ్చిందనుకొన్నా' అన్నాడు సుధాకర్

'మొట్టమొదట వీడితో చెప్పినపుడు వీడూ అలాగే అనుకున్నాడు' అని, శేఖరం మాధవ్‌వేపు చూసి చిరునవ్వు నవ్వుతూ— 'వాడు సరే మొన్నీ మధ్య తిరిగివచ్చిన కథను మళ్ళా తిరగరాస్తూ ఆలోచనలో ఉండటంవల్ల అపార్థంచేసుకున్నాడనుకో, మరి నీకేమొచ్చింది జబ్బు? ' అన్నాడు సుధాకర్‌తో

'నేనూ అదే ప్రయత్నంలో ఉన్నాలే' అన్నాడు సుధాకర్

'మర్చేను నీ— 'వేయి బుడగలు'— తిరిగివచ్చింది కదూ' అన్నాడు శేఖరం

'కాస్తాకూస్తా రచనా ఏమున్నానా? ఓ చిన్నస్పైజు కెలంత ఉంటుందాయె!' అన్నాడు మాధవ్

'అంచేతే ఈసారు వాల్యూమ్ తగ్గేట్టుగా కుదించి వ్రాస్తున్నాను, పోస్టల్ ఖర్చులుకూడ తగ్గుతాయని ' అన్నాడు సుధాకర్

'ఆరేయ్! పోస్టల్ ఖర్చులంటే గుర్తుకొచ్చింది ఈ మధ్య 'బుక్‌పోస్ట్'కి కూడ 'డబ్బ్' దొరకటం లేదురా మహాకటకటగా ఉందిసుమా!' అన్నాడు మాధవ్

'ఏం ? మీ ఇంట్లో వాళ్ళుకూడ నిన్ను చిల్లర కొట్టుకూ కూరగాయలు, తేవటానికీ పంపించ టం మానేశారా ?' అనడిగాడు శేఖరం

'అలా పంపినప్పుడు తృణమో పణమో మిగుల్చు కొంటున్నానని ఓ దుర్ముహూర్తాన వాళ్ళకి తెల్సి పోయింది ' అన్నాడు మాధవ్

'నాన్నలూ! అవన్నీ గతించిన స్మృతులు అవన్నీ ఎందుకు తిరగ తోడుకొంటారు ఆరోజుల్లో మార్కెట్‌కి పంపినప్పుడూ, బజార్లో ఏవైనా వస్తువులు కొనుక్కు రమ్మని పంపినప్పుడూ, డబ్బులు మిగలచూచుకొని, వాటితో ఎంచక్కా రచనలు పత్రికలకి పంపుకొనే వాళ్ళం ఇప్పుడా ఛాన్సు పోయింది వా బదులు ఇప్పుడు మా తమ్ముణ్ణి బజారుకి పంపుతున్నారు మా ఇంట్లోవాళ్ళు' అన్నాడు బాధగా సుధాకర్

'మా ఇంటోకూడ అంతే! కాని మా తమ్ముడు నా తర్వాత దారిపోయాడు వాడూ ఎలాగో ఆబద్దాలో సుబద్దాలోఆడి పావలో అర్ధో మిగుల్చు కొంటూనే ఉన్నాడు ' అన్నాడు శేఖరం

'అదేనా! మీ తమ్ముడూ, మా తమ్ముడూ కలిసి రోజుకో గాలిపటం కొని ఎగరేస్తుంటే ఎక్కణ్ణుంచి వచ్చాయా వీళ్ళకి డబ్బులనుకొన్నా—అసలు రహస్యం ఇదన్నమాట' అన్నాడు సుధాకర్

'ఒరేయ్! మనవాడు సామాన్యుడా? వాళ్ళ తమ్ముడు మిగుల్చుకొన్నదాంట్లో వీడు సగం కొట్టే స్తున్నాడు ' అంటూ శేఖరం—గుట్టు బయట పెట్టాడు మాధవ్

'అరి నీ కథ పత్రికలో పడా! మీ తమ్ముడి కమిషన్ వ్యాపారంలో నీ బ్రోకరేజి కూడానా?' అన్నాడు సుధాకర్ విస్తుపోతూ

'ఒరేయ్! మొన్ననేమైందో తెల్సా! మా తమ్ముడు ఓ పావలా కాసు ఎగరేస్తుంటే— ఇదెక్కడిదిరా మారని పావలా నీ దగ్గరుంచుకున్నావ్! ఇలా తేమ్మా, నే మార్చేస్తాను ' అని వాడి దగ్గర్నుంచి తీసుకున్నాను ఇంతవెధవ! ఎక్కడ తెలివివాడిదే నేను తన దగ్గర పావలా కాసు తీసుకున్నానని వాడు మా నాన్నకి ఫిర్యాదుచేశాడు 'గాడిదా! నేను మంచిపావలా వాడికి ఇస్తే— మారదని తీసుకుని వాణ్ణే మోసం చేస్తావా ?' అంటూ మా నాన్న నన్ను నానా చివాట్లుపెట్టారు ఏమని చెప్పన్లే ఇలా ఉంది మన స్థితి ' అంటూ శేఖరం విచారంగా మొహంపెట్టాడు

ఇంతలో లైబ్రరీలో పనిచేసే కుర్రాడు అటు వేపుగా వచ్చి, 'మీరు చివాట్లుతింటం అలా ఉంచి, ఇంకొంచెంసేపు ఇక్కడ ఇలానే మాట్లాడుతూ కూర్చున్నారంటే లైబ్రేరియన్‌చేత మీకంటే ముందు నాకు చీవాట్లు తప్పవు గమ్ముగా కూర్చుంటే కూర్చోండి లేకపోతే బైటికి వెళ్ళి మాట్లాడు కోండి బాబూ!' అంటూ అభ్యర్థన నోటి పారేసి వెళ్ళిపోయాడు

ఇంకా ఏదో మాట్లాడుకోవల్సిన విషయాలు మిగిలిపోయినట్లుగా ముగ్గురూ గ్రంథాలయం లోంచి బయటికొచ్చి దగ్గరలోనే ఉన్న పార్కువేపు నడిచారు

'ఏంటి! మాధవ్ ఇవాళ అదోకరకంగా ఉన్నాడు ? అన్నాడు సుధాకర్ శేఖరంతో పార్కులో గడ్డిమీద తాపీగా కూర్చుని

'ఏంలేదు వాడు మొన్న పంపిన—'తిరిగిరానిది' అనే కథను త్రిప్పిపంపడానికి తగినన్ని స్టాంపులు కవర్లో పెట్టి పంపిందిలేందీ సరిగాగుర్తులేదుట అది నిజంగా తిరిగిరాదేమోనని వీడి విచారం' అన్నాడు శేఖరం దానికి సుధాకర్ భూమండలం బ్రద్దలయ్యేలా నవ్వి—

'ఒరే మై డియర్ మాధవ్! నీ కా భయమేమీ అవసరంలేదురా స్టాంపులు జతపర్చి పంపకపోయినా, నే నీ మధ్య పంపిన కొన్ని కథలు వెనక్కి వచ్చేశాయ్! నీ కథకూడ వెన్వెంటనే వచ్చేస్తుంది భయపడక—' అని నాలిక కొరుక్కుని,— 'అంటే నీ కథ తిరిగిరావా లని నా వాంఛితం కాదనుకో. అయినా నీ శాటిస్‌ఫాక్షన్ కోసం చెబుతున్నా!' అంటూ పూర్తిచేశాడు.

'ఇక్కడ రాతపత్రికవాళ్ళంతా అడిగి తీసుకుని మరీ వేసుకుంటున్నారుకదా మన కథలు పత్రికల వాళ్ళు త్రిప్పిపంపుతా రెంచేతంటావ్ ?' అని ఎన్నాళ్ళనుంచో మనసులో ఉన్న అనుమానం బయట పెట్టాడు మాధవ్!

'ఏ విద్య నేర్చుకోవ్నా ఓ గురువంటూ ఉండా లన్నారు అందుకనే ఇప్పుడు చూడు నీకీ సందేహం వచ్చిందా. ఈ సమయంలో ఓ గురువుగారు గనుక ఉన్నట్లయితే ఎంచక్కా నీ సందేహం తీరిపోను' అన్నాడు సుధాకర్

'మహా మవ్వేమిటో చెబుతున్నావ్‌కాని, ఏక లవ్యుడు ఏ గురువుదగ్గర విద్యనేర్చుకొన్నాడని అంత గొప్పవాడయ్యాడంటావ్?'అని ప్రశ్నించాడు మాధవ్.

'అతనుకూడ ఎవర్నో ఒకర్ని గురువని అను కునేకదా విలువిద్య నేర్చుకొన్నాడు!' అని సమర్థించు కొన్నాడు సుధాకర్

'ఒరేయ్! గురువంటే గుర్తుకొచ్చింది ఈ మధ్య భాస్కరంగాడు చాలాఅరుదుగా కనబడు తున్నాడే! ఎప్పుడైనా కనబడ్డా, చాలా ముక్తసరిగా మాట్లాడుతున్నాడు మనమంటే ఏమన్నాకుళ్ళు పడిందా?' అంటూ శేఖరం తన సందేహం బయట పెట్టాడు

'భలేవాడివిరా మనమంటే వాడికి కుళ్ళెందుకు?' అన్నాడు సుధాకర్

'మన కథలన్నీ తిరిగివచ్చేస్తున్నాయని '

'కుళ్ళంటే మన కథలు తిరిగివచ్చిందానికి వాడు సంతోషిస్తాడు అంతేగాని ఏడుపెందుకూ ?' అన్నాడు సుధాకర్

'అదికాదురా మనం ఈ మాత్రమున్నా వ్రాసి పంపుతున్నాం వాడు అదీ వ్రాయలేదుగా పంపే టప్పుడేమో రెండో కంటివాడికి తెలీకుండా పంపుతా మయ్యె మనం తిరిగిరావడం వాడి కళ్ళలో పడక తప్పదుగా ఎప్పుడూ ఆ పోస్టాఫీసువద్దే కాపేసి చస్తా డయ్యె మనవి ఇన్ని కథలు తిరిగివచ్చేస్తుంటే— 'అమ్మో! ఇన్ని కథలు రాసేస్తున్నారా వీళ్ళని వాడికి ఏడుపుగా ఉండదా అని నే నవేది ' అన్నాడు శేఖరం

'నువ్వన్నది నిజమే కాని వాడు మనల్ని చూసి కుళ్ళు కునేది ఏమీ ఉండదని నా అభిప్రాయం ఎంచేత నంటావా ? మనవ్రాతపత్రిక— ''ఆకలి''కి వాడు ధారావాహిక నవల పోటీ రాసేస్తున్నాడట ' అని ఓ తాజావార్త వందించాడు మాధవ్!

'అమ్మ బాబోయ్! ధారావాహిక నవలే! ఒరేయ్! తెరవెనకాల వీడికి ఎవరో ఉన్నార్రా, ఎవరో గురువుని పట్టాడు వీడు లేకపోతే వీడికీ తెలివి ఎక్కణ్ణుంచి వచ్చిందంటావ్ ?' అని మాట్లాడుతున్నవాణ్ణి, ఎదురుగా చూస్తూ— 'ఆఁ' ! అని అలాగే నిశ్చేష్టుడై ఉండిపోయాడు శేఖరం తక్కిన ఇద్దరూ కూడా శేఖరం చూస్తున్నవేపుగా చూస్తూ— 'ఆఁ!' అన్నారు సంయుక్తంగా ఆశ్చర్యంతో!

ముంజేతులు కనిపించీకనిపించకుండా ఉన్న ఖద్దరు లాల్చీ వేసుకొని, కట్టుకొన్న పంచ అంచులు నేలపై జీరాడుతున్నదికూడ గమనించకుండా, పల్లటి

37వ పేజీ చూడండి

సాహితీ చక్రవర్తులు

21—వ పేజీ తరువాయి

ప్రేమలో అమర్చిన తెల్లటి అద్దాల్లోంచి ధ్యాన ముగ్నుడై ఉన్నట్లుగా చూస్తూ, ఒకచేతిలో ఏదో పుస్తకం, మరో చేతిలో గొడుగుకర్రలా ఉన్న చేతి కర్రను అడుగడుక్కూ నేలపై పోటీగా ఉంచుకొని, తనవేపే నడిచి ఒస్తున్న ఓ పెద్దతరహా మనిషీ, అతని పక్కనే అడుగులో అడుగువేసుకుంటూ వస్తూన్న భాస్కరం వాళ్ళకి కనిపించారు

'స్వాగతం ! సుస్వాగతం !' అన్నారు ముగ్గురూ; భాస్కరం, ఆ నూతన వ్యక్తి దగ్గరికి రాగానే దిగ్గున లేచి ముక్తకంఠంతో

భాస్కరం వినయవిధేయలతో ఆయనకు పార్కులో బెంచీ చూపించాడు ఆయన మౌనంగా నడిచి వచ్చి, సిమెంటు బెంచీమీద కూచున్నారు ఆయన కెదురుగా కింద వచ్చికమీద నెమ్మదిగా కూచున్నాడు భాస్కరం తక్కిన ముగ్గురూకూడా యాంత్రికంగా ఒకే వరసలో భాస్కరంపక్కనే కూచున్నారు

పెద్దమనిషి ముందు ఒక్కసారి గంభీరంగా ఆకాశంలోకి చూచి, తదుపరి తల దించి, భాస్కరం మీదికి దృష్టి మళ్ళించి, ప్రసన్నవదనంతో తక్కిన ముగ్గుర్నీ చూస్తూ చిరునవ్వులో ఇలా అన్నారు :

'భాస్కరంద్వారా మిమ్మల్నిగురించి పూర్తిగా తెల్సుకున్నాను ఈ రోజు మిమ్మల్ని కల్సుకొన్నం దుకు నాకు చాలా ఆనందంగా ఉంది !'

మాధవ్‌కి ఇదంతా ఏదో గజిబిజిగా ఉంది

'ఇంతకీ తమరెవరో తెల్సుకోవచ్చా ?' అన్నాడు ఉండబట్టలేక

'నా విషయం కొద్ది నిముషాల్లోనే భాస్కరం మీకు తెలియపరుస్తాడు ఇంతలో నేను రెండు ముక్కలు మాట్లాడదల్చుకొన్నాను మీకేమన్నా అభ్యంతరమా ?' అన్నాడా పెద్దమనిషి !

'లేదన్నట్టు మూడు తలలు ఊగాయి

ఆయన చెప్పటం ప్రారంభించారు :

'ఆరోజు సాయంకాలం ఐదుగంటలైంది కొంతమంది రిక్షాలో ఓ కుర్రవాణ్ణి కూచోబెట్టు కుని నా దగ్గరికి తీసుకొనివచ్చారు అప్పుడా కుర్రాడు మాటాడలేని స్థితిలో ఉన్నాడు 'ఏమైంది?' అనడి గాను 'ఏమోనండి షికారుకని అలా పొలాలవేపుగా వెళ్ళివచ్చి— ఏదో గుండెల్లో బరువుగా ఉన్నదంటూ మైకం కమ్మిపడిపోయాడు ' అన్నారు కుర్రాణ్ణి రిక్షాలోంచి ఇంట్లోకి తీసుకురమ్మని చెప్పి మంచం పైన పడుకోబెట్టించాను దగ్గరగా వెళ్ళి చూచాను బాగా పరిచయమున్న ముఖంలాగే కని పించింది; 'పాము ఏదో కరిచిందని అనుకొంటు న్నారుకదూ ? అలాంటిదేమీ కాదు ఎక్కణ్ణుంచో చాలా దూరంనుంచి పరిగెత్తుకుని వచ్చినట్టున్నాడు అలుపువచ్చి సొమ్మసిల్లి పడిపోయాడు అంతే ! త్వరలోనే తేరుకుంటాడు ఇక్కడే ఉంచి కొంచెం సేపు విశ్రాంతి తీసుకోనివ్వండి ' అన్నాను కొంచం సేపయ్యాక కుర్రాడు స్మృతిలోకి రావటం మొద లెట్టాడు దగ్గరగా వెళ్ళి చూచాను ఏదో కలవరిస్తు న్నట్టుగా ఉంది చెవి దగ్గరగా పెట్టి విన్నాను. అంతే! అతన్ని గురించి పాకుపూర్తిగా తెల్సిపోయింది వెంటనే ఇంట్లోకి వెళ్ళి కొంచెంసేపయ్యాక వచ్చి— 'అబ్బాయ్ ! నీ కథ పత్రికలో పడింది !' అన్నాను దగ్గరగా అతని చెవిలో అంతే! అతను దిగ్గున లేచి కూచున్నాడు తర్వాత మామూలుగా అందరితో మాటాడ్డం మొదలెట్టాడు ఆ రోజు పెద్దవాళ్ళు ఇంటికి తీసుకునివెళ్ళినా, మర్నాడు మా ఇంటికి వచ్చి నాలో మాట్లాడిన ఆ కుర్రాడు నా కత్యంత సన్ని హితుడయ్యాడు. అతను ఎవరో తెల్సుకోవాలని మీరు ఉబలాట పడుతున్నట్లుగా మీ ముఖాలు చూస్తేనే తెలుస్తోంది ఈ విషయంకూడా భాస్క రమే ఇప్పుడు మీకు తెలియపరుస్తాడు' అనేసి భాస్కరంవేపు వాత్సల్యంతో చూస్తూ —'అబ్బాయ్! ఇదంతా ఏమిటో తెలిక నీ మిత్రులు తికమకపడు తున్నట్టున్నారు ఇటు వచ్చి రెండు ముక్కలు చెప్పు!' అన్నారు తమ సంభాషణ ముగిస్తూ

'వీరు ప్రఖ్యాత రచయిత 'స్వామీజీ'గారు అనేకపత్రికల్లో వీరి పేరు తరచుమీరు చూస్తూనే ఉంటారు వీరు ప్రస్తుతం ఈ ఊళ్ళోనే ఉంటు న్నారు వృత్తి : వ్యవసాయం ఉపవృత్తులు వైద్యం, మంత్రాలు వెయ్యడం హాబీలు : రచనలు చేయడం లేక అలాంటి కళలు ఏవైనా నేర్చుకునేవాళ్ళను ప్రోత్సహించడం ఊరి బయటనుంచి వేగంగా పరిగెత్తుకుని రావడంలో స్పృహలేకండా పడిపోయిన ఓ కుర్రాణ్ణి ఎలా తమసమయస్ఫూర్తితో ఈ ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చింది మీరువిన్నారు ఆ కుర్రాణ్ణి నేనే నాకు స్వామీజీ నిజంగా ప్రాణ దానం చేశారు తర్వాత నా అభినివేశాలు ఏమిటో కనుక్కొని తమ అమూల్యమైన సలహాలిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న 'స్వామీజీ'గార్ని నా గురు దేవులుగా ఎంచుకొన్నాను మీరు నా ప్రాణస్నేహి తులు కనుక ఇక్కడికి తీసుకునివచ్చి, మీకు పరిచయం చేశాను మీకు సందేహా లేమన్నాఉంటే అడగండి!'' అంటూ ఓ ఉపన్యాసం దంచి కూచున్నాడు భాస్కరం

'అయ్యా ఇంతకీ మావాడు రచయిత అనే విష యం మీ రెలా పసికట్టారు ?' అనడిగాడు శేఖ రం— భాస్కరం కూచోగానే, అందాకా ఆ ప్రశ్నే అడగటానికి వేచి ఉన్నట్టుగా

స్వామీజీ గుండెలదాకా పెరిగి పండిన గెడ్డం సవరించుకొని—'సాధారణంగా భగ్నప్రేమికులూ, భావకవులూ, ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయ వాదులూ, రేగిన జుట్టుతో, చిరిగిన బట్టలతో ఏదో పోగొట్టుకొన్నది అన్వేషిస్తున్నట్టుగా కనబడుతూ ఉంటారు భాస్కరం వయస్సు అతన్ని అటు భగ్న ప్రేమికుడుగా కాని, ఇటు రాజకీయవాదిగా కాని ఊహించడానికి వీలులేని స్థితిలో ఉంది కనుక ఇతను తప్పక సాహితీ రంగంలో ఇప్పుడిప్పుడే అడుగుపెడు తూన్న రచయిత అయిఉంటాడని ఊహించాను అందులో నా దగ్గరికి తీసుకొనివచ్చినప్పుడు భాస్క రం— 'కథ తిరిగివచ్చింది !' అని ఏదో కలవరిస్తు న్నాడు దాంతో నా ఊహ నిజమైన అసలు సంగతి పసికట్టాను ' అని సందేహ నివృత్తి చేశారు స్వామిజీ!

ఇంకా ఏమన్నా సందేహాలుంటే అడగమన్న ట్టుగా తక్కిన ముగ్గురివంకా చూశాడు భాస్క రం !

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మను ష్యులయొక్క ఆచూకీ, దొంగిలింపబ సొమ్ము, ఓడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబువ్రాసిన సమయం తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,

10వ లైను, అరండల్ పేట, గుంటూరు2

నాకాస

చేటినుండి ఈ ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితముగా లభ్య పరచుకొనబడి, పరమహంస క్రియలతో మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు

8ఔ॥ రు. 3–75 పోస్టేజి ప్రత్యేకం.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2

నెలకు రు. 300 గడించండి

డ్రాయింగ్ & పెయింటింగ్

ఫ్రీ హాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్స్, సైన్ బోర్డులుతయారీ నేర్చుకొని డబ్బుగడించండి. సమర్థులైన డ్రాయింగ్ మాస్టర్, డ్రాఫ్ట్స్ మన్, పెయింటర్, డిజైనర్ కండి 400 చిత్ర ములు, ముఖ్యమైన పాఠములుగల సమగ్రమైన పుస్తకం రు.5/—వివాహజీవితం 88పటములు గలదు. రు. 5/— పోస్టేజి రు 1/— అదనం.

Globe Book Depot (A 41)
Halka No 23, ALIGARH CITY.



సాహితీ చక్రవర్తులు

'మా సంగతి మీ కిప్పటికి పూర్తిగా తెలిసే ఉండ వచ్చు! ఇంతకీ మా 'రాతలు' వెలుగులోకి వచ్చే అవ కాశం లేదంటారా ?' అన్నాడు సుధాకర్ !

'ఆ విషయమే భాస్కరంకూడ నన్నడిగాడు ప్రస్తుతం మీ దగ్గరున్న రచనలన్నీ భాస్కరంతో పంపండి, వాట్ని క్షుణ్ణంగా చదివి చూచి 'వారం రోజుల్లో వాటిలోని లోటుపాట్లు చెప్పి కథారచ నలో కొన్ని మెలుకువలు చెప్తాను ' అన్నారు స్వామీజీ

'రేపే మా రచనలన్నీ భాస్కరంతో పంపుతాం' అన్నాడు మాధవ్ అందరి తరఫునా

'తప్పకుండా పంపండి త్వరలోనే మళ్ళా కలుసు కొందాం" అంటూ లేచారు స్వామీజీ !

'మమ్మల్నికూడ భాస్కరంలాగే తమ శిష్యు లుగా భావించి దయతో మా రచనలు పరిశీలించండి' అని వాలిక కరుచుకొన్నాడు శేఖరం, తన మాటలు తనకే పేలవంగా ఉన్నట్లు తోచి

ముఖంమీద వెలిసిన చిరునవ్వుతో శిష్యులు నలుగురూ వెంట రాగా మెల్లిమెల్లిగా పార్కులోంచి నిష్క్రమించారు స్వామీజీ !

* * *

'హలో !'

'హలో !'

'హలో !'

ఆరోజు సాయంకాలం పార్కులోకి రాగానే ఒక ర్నొకరు పలకరించుకుంటున్న శేఖరం, సుధాకర్, మాధవ్‌లు నాలుగో— 'హలో'— వినిపించకపోయే సరికి టక్కున ఆగిపోయారు ఒకసారి పార్కు అంతా కలయజూచారు

'సోదర రచయితలూ !— 'దాస్రశీ'— చిరు దాకితుడైన మన భాస్కరంగాడు రాలేదేంచెప్మా ! అన్నాడు శేఖరం

'వాడు గురుజీఅయిన 'స్వామీజీ' గారితో కాని కలిసిరాడు' అన్నాడు సుధాకర్

"పక్షి తే ! దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్య డన్నట్లుగా మొన్న రచనలు తీసికెళ్ళినప్పుడు స్వామీజీ ఇంటికెళ్ళి— మనమే స్వయంగా అవన్నీ ఆయనకి అందజేసుకుని మనగోడు, చెప్పకుంటా మంటే ఒప్పుకున్నాడూ!' అన్నాడు మాధవ్ తన అక్కసులంతా వెళ్ళగక్కుతూ

'వాడు ఉత్తివెధవ అయ్యాడు' అన్నాడు సుధా కర్

'అదేలా ?' అనడిగాడు శేఖరం

'అందరికీ మంచిగా ఉంటూ, ఇతరులకు సహాయం చేస్తూ ఎవడన్నా ఉంటాడు చూశావ్ ! వాణ్ణి నరూ తొరగా మంచివాడనరు అదే వాడి పనేదో వాడు చూచుకొంటూ, వాడి గొడవేదో వాడు పడుతూ ఎవడి మంచి వాడు చూచుకుంటుంటాడు చూశావ్, వాణ్ణి వెంటనే 'వెధవ' అనేస్తారు ' అని విశదీకరించాడు సుధాకర్

'అబ్బ ! ఏం మాక్కులు వస్తున్నాయిరా నీ నోటి నుంచి ఈ మధ్య నాకే గనక అవకాశం అధికారం ఉంటే నువ్వు చెప్పిన ఈ నాలుగువావాక్యాలకూ ఈ సంవత్సరం 'నోబెల్ బహుమానం' నీకే ఇచ్చే ద్దును ' అన్నాడు శేఖరం

'ఎందుకురా తొందరపడతావ్ ! ఇవాళ 'స్వామీజీ' గారు రాగానే మన భవిష్యత్తు అంతా తేలిపోతుందిగా ఒకవేళ నోబెల్ బహుమానం పొందిన ప్రథమాంధ్ర రచయితను నేనే అవుతానేమో' అన్నాడు సుధాకర్

'అరుగో రానే వచ్చారు గురు శిష్యులు' అన్నాడు మాధవ్ ముందుకి చూస్తూ !

భాస్కరాన్ని వెంటపెట్టుకుని వచ్చిన స్వామీజీ మెల్లిగా నడుచుకొంటూ వచ్చి, మామూలు ప్రకారం పార్కు—బెంచీమీద ఆసీనులయ్యారు ఆయన కెదురుగా ఒకే సరళరేఖలో కూచున్నారు శిష్యులు నలుగురూ ! కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచాక స్వామీజీ తమ మౌనం భంగపరుస్తూ ఇలా అన్నారు

'నాయనలారా ! బుద్ధిగా చదువుకొని కాలేజీలో ప్రవేశించారు మీరు పెద్దల అండ ఉంది బుద్ధి కుదిరి చదువుకుంటే పైకి పోగల అవకాశాలున్నాయి ముక్కుపచ్చలారని మీరు, ముఖాలు మాడ్చుకొని గడ్డాలు పెంచుకుని, చినిగిపోయిన బట్టలతో తిరుగుతూ, సందర్భశుద్ధిలేని రాతలు రాస్తూ మీ ఆలోచననూ, కాలాన్ని ఎందుకు వృథాచేస్తారు? మిమ్మల్ని నా పిల్లలుగా భావించి చెబుతున్నాను వినండి మీరు చేసేదంతా వృథాప్రయాస మీ రచనలన్నీ బాగా లేవని నేనన్ను కాని సంతృప్తి కరంగా మాత్రంలేవు నా మాటలు వినండి కాలా న్నిలా వ్యయపరచకండా శుభ్రంగా ఉంటూ శ్రద్ధగా చదువుకోండి మీ బాగు కోరి నేనూ చెబుతున్నాను నా మాటలు ఈ సమయంలో మీ మనసుకు కష్టం కల్గించవచ్చు ! కాని నేచెప్పిన ఈ మూడుముక్కలూ నిజమవునో కాదో బాగా ఆలోచించి చూడండి మీకే బోధపడుతుంది ఇంతకంటే నేను మీకు చెప్పేదేంలేదు సెలవ్ !'

అలా చెప్పేసి స్వామీజీ అనుకోనట్టుగా లేచి భాస్కరంతో సహా బయటికి వెళ్ళటానికి ఉద్యుక్తు లయ్యారు.

శేఖరం, సుధాకర్, మాధవ్‌లకు తామంతా ఓ కలలో ఉన్నట్టుగా తోచి ఓసారి ఒకర్నొకరు గిల్లుకుని చూచుకొని, అది కల కాదని, వాస్తవంలో ఉన్నామని తెల్సుకొని ఏక కంఠంతో— 'అయ్యా ! మీ అమూల్య సందేశానికి మా ధన్యవాదాలు దయచేసి మారచనలు మాత్రం మా కిప్పించండి అన్నారు స్వామీజీతో

'అవి ఎప్పుడో అగ్నిహోత్రుడికి సమర్పిత మయ్యాయి ' అని స్వామీజీ చకచకా బయటికి వెళ్ళిపోయారు భాస్కరంతో సహా !

దాంతో, నట్టనడిసముద్రంలో పడినవాడికి తుఫాను కూడ తోడైనట్టుకాగా— 'హరహరా !' అంటూ కుప్పగా కూలిపోయారు శేఖరం, సుధాకర్, మాధవ్‌లు ముగ్గురూ

* * *

రెండుమూడు నెలలయ్యాక ఓనాడు శేఖరం, సుధాకర్, మాధవ్‌లు ముగ్గురూ, భూతలాన్ని పరి శోధనచేస్తున్నట్టుగా తలలు దించుకొని మౌనంగా ఏదో ఏదో తీవ్రాలోచనచేస్తూ పార్కులో ఓ మూలగా కూచుని ఉన్నారు

కొంచెం సేపయ్యాక ఎవరో పక్కనే వచ్చి కూచు న్నట్టు అలికిడి అయి ముగ్గురూ ఒక్కసారిగా వంచిన తలలు పైకి ఎత్తారు వెంటనే ఎదురుగా కూచుని ఉన్న భాస్కరంమీద పడి—ఏమేమో చేద్దామను కున్నారు కాని, అతని దీన వదనం చూచి ఆపని మానే శారు భాస్కరం కనబడితే చాలు, పట్టుకు దులి పేద్దామనే తలంపుతో కొన్ని ఘాటైన డైలాగ్సు కూడ ఎన్నుకొని వాగ్యుద్ధానికి తయారుగా కూచునిఉన్న ఆ ముగ్గురికీ కనీసం మాట్లాడే అవ కాశం కూడ ఇవ్వకుండా అక్కడికి వచ్చి కూచున్న తక్షణమే ఆకాశంలోకి చూస్తూ (అప్పుడు తామున్న పరిస్థితిలో వాళ్ళ ముఖాల్లోకి తిన్నగా చూడలేక) ఏదో ఆవేశంలో తన సంభాషణ మొదలెట్టాడు భాస్కరం !—

'ఇలా జరుగుతుందని అనుకోలేదుర్రా మీ కథ లన్నీ కాజేసి, మార్చివ్రాసి, మారుపేరుతో పత్రిక లకు పంపుదామని నాటకాల 'నరహరి'తో— 'స్వామీజీ'—గా నాటకం ఆడించాను, కాని మీరు నా కిచ్చిన కథలన్నీ వాడే తస్కరించి వాకే నామాలు పెట్టేశాడు 'సంగ్రాహి' పేరుతో ఈమధ్య పత్రి కల్లోవచ్చిన కథలన్నీ నరహరిగాడు మనదగ్గర హరించినవే ! ఆరోజు నేను పడిపోయినట్లూ— వాడు నాకు స్వప్రహవచ్చేటట్లుగా చేసినట్లు వాడి చేత చెప్పించిందంతా వట్టి కల్పనే ! ఇదంతా అయింది నావల్లనే జరిగింది జరిగినట్టు చెప్పాను. ఇక నన్ను మీరు ఏంజేసినాసరే!' అంటూ భాస్కరం తన సంభాషణ ముగించి, ఆకాశంలోనిల్పిన తన చూపులు, కిందికి దింపి, ఎదురుగా చూశాడు

అతన్ని ఏమైనా చెయ్యటానికి అక్కడ ఎవరూ లేరు పార్కులో ఎత్తుగా పెరిగిన గడ్డిమీద బల్ల పరుపుగా పడిపోయిఉన్న అతని ముగ్గురు మిత్రులు మాత్రం కన్పించారు భాస్కరానికి

'అయ్యో ! ఎంతఘోరం జరిగిపోయింది' అను కొంటూ పార్కులో ఓ మూలగాఉన్న పంపు దగ్గ రికి—పరిగెత్తాడు భాస్కరం నీళ్ళకోసం ! ★

"నవలలు, కథలు రాయాలనే కోర్కె కలిగి విఫల మనోరథుడై దరిమిలాను పుంఖాను పుంఖా లుగా విమర్శలు సాగించి, తన డెబ్బయ్యో యేట మరణిస్తూ ఒక ప్రసిద్ధ రసజ్ఞుడు నవలలు రాద్దా మనుకుంటున్న తన మనుమడికి ఇచ్చిన సలహా: "నవలలు రాయా లనిపించి చేతకాకపోతే ఆత్మ హత్యచేసుకో గాని అనక విమ ర్శలుచేసి, నీ మరణాన్ని మరింత నరకబాధగా చేసుకోకు" అని.

ఎమ్. సోమనాథ్ (నూజివీడు)